విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189


TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల బుధవారం 28 మే 2025 పేజీలు : 6 వెల : 2.00


## మళ్లీ దాడికి ప్రయత్నిస్తే ఆపరేషన్ సిందూర్ కంటే తీవ్ర

# పరిణామాలుంటయ్: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ




ఇండియాను ద్వేషించడమే పాకిస్తాన్ పనిగా పెట్టుకున్నదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇండియాను ఎలా దెబ్బ తీయాలా అని పాక్ ఆలోచిస్తూ ఉంటుందని విమర్శించారు. పేదరికాన్ని నిర్మూలించి ఆర్థికాభివృద్ధి సాధించే లక్ష్యంతో ఇండియా ముందుకెళ్తుంటే.. పాకిస్తాన్ మాత్రం టెర్రరిస్టులను పెంచి పోషిస్తున్నదని మండిపడ్డారు.టెర్రరిజం అనే రోగాన్ని పాకిస్తాన్ యువతే నయం చేయగలదన్నారు. ప్రపంచంలోనే ఇండియా 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా ఎదిగితే.. మీరు ఎక్కడున్నారని పాకిస్తాన్ ప్రజలను మోదీ ప్రశ్నించారు. ఉగ్రవాదాన్ని భూస్థాపితం చేయడానికి పాకిస్తాన్ ప్రజలు, ముఖ్యంగా యువత ముందుకు రావాలని కోరారు. రొట్టెలు తిని ప్రశాంతంగా బతకాలని.. లేదంటే తన వద్ద బుల్లెట్లు ఉన్నాయని హెచ్చరించారు.ఇండియా, పాకిస్తాన్ విభజన తర్వాత ఆ దేశం మనతో శత్రుత్వం, ద్వేషమే పెంచుకున్నదని అన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం గుజరాత్?కు చేరుకున్న మోదీకి ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. వడోదర ఎయిర్ పోర్ట్ నుంచి ఎయిర్?ఫోర్స్ స్టేషన్ వరకు రోడ్ షో నిర్వహించారు. బీజేపీ నేతలు, గుజరాత్ ప్రజలు జాతీయ జెండాలు పట్టుకుని నినాదాలు చేశారు. దాహోద్‌లో రూ.24వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలలో పాల్గొన్నారు. ఆపై భుజ్ లో నిర్వహించిన ర్యాలీలోనూ పాల్గొని మాట్లాడారు.

## కారుణ్య నియామక కల నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి




వరంగల్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ బి.భీమ్ సింగ్ సర్వీస్ లో ఉండగా 1996 సెప్టెంబర్? 24న ఎన్ కౌంటర్ లో మరణించారు. తండ్రి మరణం నేపథ్యంలో కారుణ్య నియామకం కోసం ఆయన కూతురు బి. రాజ శ్రీ దరఖాస్తు చేసుకున్నారు. అయితే వివిధ సాంకేతిక కారణాలు చూపిస్తు గత ప్రభుత్వాలు ఆమెకు ఉద్యోగం ఇవ్వడానికి నిరాకరించాయి. రాజ శ్రీ అనేక సార్లు ప్రభుత్వానికి విజప్తి చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. అయితే రాజ శ్రీ సమస్యను వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.మానవతా దృక్పథంతో స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి నిబంధనలు సడలించైనా సరే ఉద్యోగం ఇవ్వాలని సీఎంవో అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో హెూం శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో రాజ శ్రీ తన కుటుంబంతో కలిసి వచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు పాల్గొన్నారు.

## వర్షాకాలంతోపాటు ప్రకృతి విపత్తుల దృష్ట్యా ప్రజలకు


# మూడు నెలలకు సంబంధించిన రేషన్




వర్షాకాలంతోపాటు ప్రకృతి విపత్తుల దృష్ట్యా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుం డా ఉండేందుకు మూడు నెలలకు సం బంధించిన రేషన్ (ఆహారభద్రతా కార్డు లు) బియ్యాన్ని ప్రభుత్వం ఒకేసారి పంపిణీ చేయనుంది. ఇందుకోసం జిల్లా యంత్రాంగం తగిన కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల తో రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు జిల్లా అధికారులను సమాయత్తం చే సింది. జూన్, జూలై, ఆగస్టు నెలల రేషన్ బియ్యాన్ని జూన్ 25లోగా పంపిణీ చేసే లా ప్రణాళికలు రూపొందించింది. ఈ మేరకు ఆన్‌లైన్ అలాట్‌మెంట్ ఇచ్చింది.

## నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జూన్ 8, 9 తేదీల్లో

# చేప ప్రసాదం పంపిణీ



మృగశిర కార్తె సందర్భంగా గత 178ఏళ్లుగా బత్తిన కుటుంబం చేప ప్రసాదాన్ని పంపిణీ చేస్తుంది. ఈ ఏడాది కూడా చేప ప్రసాదం పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం తేదీలను కూడా ప్రకటించారు.ఆస్తమా, శ్వాసకోశ సమస్యల నుంచి చేప ప్రసాదం ఉపశమనం కలిగిస్తుందని ప్రజలు నమ్ముతుంటారు. భారీ సంఖ్యలో ప్రజలు చేప ప్రసాదం స్వీకరించేందుకు వస్తుంటారు. ఈసారి వచ్చే నెలలో చేప ప్రసాదం పంపిణీ చేయనున్నారు. హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జూన్ 8, 9 తేదీల్లో చేప ప్రసాదం పంపిణీ చేయనున్నట్లు బత్తిన సోదరులు తెలిపారు.జూన్ 8, 9 తేదీల్లో చేప ప్రసాదం పంపిణీ నేపథ్యంలో ఏర్పాట్లపై 21శాఖల అధికారులతో సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి సమీక్ష నిర్వహించారు. నిర్వాహకులు, ఎగ్జిబిషన్ సొసైటీ, ఎన్జీవోలు ఇతర శాఖల అధికారులతో చర్చించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని అందరూ సమన్వయంతో పూర్తి చేయాలని డీసీపీ ఆదేశించారు.

## తిరుమల కొండకు పెరిగిన రద్దీ

# మెట్ల మార్గంలో భక్తులకు మజ్జిగ పంపిణీ




తిరుమల కొండకు రద్దీ పెరిగింది. వేసవి సెలవుల కారణంగా శ్రీవారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. అలిపిరి మెట్ల మార్గంలో నడుచుకుంటూ వెళ్లే భక్తులకు టీటీడీ మజ్జిగను పంపిణీ చేస్తుంది.ఐదు రోజులుగా రికార్డ్? స్థాయిలో స్వామిని దర్శించుకున్నారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా టీటీడీ చర్యలు చేపట్టింది.మెట్ల మార్గంలో నడుచుకుంటే వెళ్లే భక్తులకు ఆంజనేయ స్వామి విగ్రహం దగ్గర భక్తులకు మజ్జిగ పంపిణీ చేస్తోంది. అలిపిరి నడక మార్ సుమారు 9 కిలో మీటర్లు ఉంటుంది. 3,550 మెట్లు ఎక్కాల్సి ఉంటుంది. దీంతో కాలినడకన అలసిపోయి వచ్చిన భక్తులు టిటిడి అందిస్తున్న మజ్జిగ తాగి సేద తీరుతున్నారు.విజిలెన్స్, ఆలయ విభాగాలు సమన్వయంగా సాధారణ రోజుల్లో కంటే 10వేల మంది వరకు భక్తులకు అదనంగా దర్శనం చేసుకుంటున్నారు.గడిచిన ఐదు రోజుల్లో ( మే 27 నాటికి) 4 లక్షల 20 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 12 లక్షల మంది భక్తులకు అన్న ప్రసాదాలు అందించారు. ఇక ఒక్కరోజే రికార్డు స్థాయిలో 5.09 కోట్ల మేర శ్రీవారి హుండీ ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.

## హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో దంచి కొట్టిన వర్షం

# అప్రమత్తంగా ఉండాలన్న వాతావరణ శాఖ




హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో వర్షం దంచి కొట్టింది.దీంతో పలు కాలనీల్లో వర్షపు నీరు చేరింది. రాకపోకలకు అంతరాయం కలిగింది. సాయంత్రంలో ఉ ద్యోగస్తుల ఇళ్లకు చేరే టైం కావడంతో పలు చోట్ల వానతో ట్రాఫిక్ జాం అయింది.మరోవైపు సిటీ మొత్తం మరో మూడు గంటల్లో పలుప్రాంతాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. గంటలకు 40నుంచి 60 కిలోమీటర్లు వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. హైదరాబాద్ సిటీలో వర్షాలున్నాయి. అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ తెలిపింది. నగరవ్యాప్తంగా జిహెచ్ఎంసి, డి ఆర్ ఎఫ్, మాన్సూన్ బృందాలు అలెర్ట్ గా ఉన్నాయని అధికారులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలు చెట్లకింద, శిథిలావస్థలో ఉన్న భవనాల దగ్గర ఉండరాదని హెచ్చరించారు. అవసరం ఉంటేనే బయటికి రావాలని సూచించారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

MINISTRY OF NEW AND RENEWABLE ENERGY
సోలార్ గృహ విద్యుత్ ఉత్పత్తి రంగంలో
సరికొత్త శకం...
మన జమ్మికుంటలో...
PM-సూర్య ఘర్ మఫ్ట్ బిజిలీ యోజన
తక్కువ ఖర్చుతో సోలార్ ప్యానల్స్
ఎంపిక కోసం ఇప్పుడే సంప్రదించండి...
SOLAR HOME
కార్తీకేయ సోలార్ పవర్
సిటికేబుల్ లైన్, పద్మశాలి భవన్ ప్రక్కన, పాత గ్రేన్ మార్కెట్ రోడ్, జమ్మికుంట.
సెల్ : 98499 96007 - బచ్చు తిరుపతి
సెల్ : 98496 58606 - కంకణాల సురేందర్‌రెడ్డి
ప్రధాన మంత్రి సూర్య ఘర్ ఉచిత సోలార్ విద్యుత్ ఉత్పత్తి పథకంలో భాగంగా ప్రతి ఇంటిపై 3KW యూనిట్‌ని ఇన్‌స్టాల్ చేయడం ద్వారా నెలకు 300 ఆపైన విద్యుత్ యూనిట్స్‌ని ఉత్పత్తి చేసి కేంద్ర ప్రభుత్వ వారు అందించే 78,000 రూ॥ సబ్సిడీని అందుకోవచ్చు.
ప్రొడక్ట్ వారంటీ వివరాలు :
- 25-30 సం॥ల ప్యానెల్ వారంటీ
- 7-10 సం॥ల ఇన్వర్టర్ వారంటీ మరియు 5 సంవత్సరాల సర్వీస్ వారంటీ
కావలసిన ఏరియా రూఫ్ టాప్ మీద లేదా రేకుల షెడ్ మీద 200-250 SFT
TATA POWER SOLAROOF
3KW యూనిట్‌ని పూర్తి ప్రాజెక్ట్ ధర రూ॥ 2,10,000/- మరియు 10,000/- రూ॥ ప్రతి కస్టమర్‌కు అదనంగా ఖర్చు అవుతుంది
1. Load Expansion Charges Rs. 1650/- per kilowatt (Expansion up to 3kilo watt by Customer)
2. Net Metering Charges Rs. 2950/-
3. TS REDCO fees Rs. 1850/-
4. Civil work cost approximately Rs. 2000/-
EMI ఆప్షన్ అందుబాటులో ఉంది
SBI Union Bank of India TGB
Prime Minister Surya Ghar Yojana Scheme

| S.No | Solar System Capacity | Total Project Cost (Customer To Pay Vendor) | DISCOM Feasibility Charges (Pay Online) | Govt. Subsidy (Will be credited to Customer A/C) | Effective Cost for Customer after Receiving Subsidy |
|---|---|---|---|---|---|
| 1 | 1 KW | ₹ 83,000/- | ₹ 2,950/- | ₹ 30,000/- | ₹ 55,950/- |
| 2 | 2 KW | ₹1,44,000/- | ₹ 2,950/- | ₹ 60,000/- | ₹ 86,950/- |
| 3 | 3 KW | ₹2,06,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,31,350/- |
| 4 | 4 KW | ₹2,59,600/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,84,550/- |
| 5 | 5 KW | ₹3,24,500/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 2,49,450/- |
| 6 | 6 KW | ₹3,89,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,14,350/- |
| 7 | 7 KW | ₹4,54,300/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,79,250/- |
| 8 | 8 KW | ₹5,19,200/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 4,44,150/- |
| 9 | 9 KW | ₹5,84,100/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,09,050/- |
| 10 | 10 KW | ₹6,49,000/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,73,950/- |

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



**జైనూర్ : మే 27 ( మన వార్త )** ప్రతినిధి డీలర్లు నిబంధనలు పాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని, నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలుంటాయని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ రావ్ హెచ్చరించారు మంగళవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆయన ఏర్పాటు చిసీన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. సీడ్స్ ఫర్టీలేజర్ వ్యాపారులు నకిలీ విత్తనాలు అమ్మితే వ్యాపార లైసెన్స్ లు రద్దు చేసి కేసులు నమోదు చేస్తాం అన్నారు. రైతులు కూడా నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దు అని అన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లోకేన్దర్ షేకు,లింగు, మాజీ సర్పంచ్ లు, ఆదివాసీ నాయకులు శంకర్, అమృత్, దత్తు, మండల మాజీ కో అప్షన్ సభ్యుడు ఫేరోజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కోట్నక దౌలత్ రావ్, హైదర్ తదితరులు ఉన్నారు.

# బోయిన్పల్లి మండల రెవెన్యూ అధికారి కి విజ్ఞప్తి..



**-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణములో స్థానిక భవననిర్మాణ రంగం కార్మికులకే పని కల్పించాలి..**
**-మండల సిపిఎం పార్టీ డిమాండ్..**

**వేములవాడ , మే 27 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు లేని పేదల గురించి ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అర్హులైన పేదలు ఎవరైతే ఉన్నారో వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తున్న సందర్భంలో ఈ మండలంలో ఇండ్ల నిర్మాణానికి సంబంధించి పనులు ఏవైతే ఉన్నాయో ఈ మండలంలో ఉన్న స్థానిక గ్రామాల భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకే పని కల్పించేటట్టు, అత్యంత ప్రాధాన్యత కల్పించే విధంగా దృష్టి పెట్టి స్థానిక గ్రామాల సుతారి కార్మికులకే ఉపాధి కల్పించాలని, ఎందుకంటే ఈమధ్య కాలంలో ఆంధ్ర ప్రాంత కార్మికులు వచ్చి ఇక్కడున్న స్థానిక గ్రామాల కార్మికుల పొట్ట కొట్టే విధంగా వ్యవహరిస్తున్నారు కాబట్టి, స్థానికులకు పని దొరకకపోవడం వల్ల కుటుంబ పరంగా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని ఇండ్ల నిర్మాణాన్ని స్థానిక కార్మికులకే పని కల్పియాలని మండల సిపిఎం పార్టీ పక్షాన స్థానిక భవన నిర్మాణ రంగం కార్మికుల పక్షాన ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఈ మండలంలో ఉన్న కార్మికులను కూడగట్టుకుని కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం చేపడతామని తెలియజేస్తూ, మండల రెవెన్యూ అధికారి కి తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, మరియు నిర్మాణ కార్మికులు అధ్యక్షులు, ఎడపల్లె బాబు, బొజ్జ శ్రీను, రెడ్డ వెని కనకయ్య, ఎడ పల్లి రాజు, కన్నం శంకర్, బొడ్డు చిరంజీవి. లింగంపల్లి గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సముద్రలింగపూర్ గ్రామంలో



**గంభీరావుపేట. మే 27 మన వార్త ప్రతినిధి.** ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మోతే నర్సింహారెడ్డి కి 40,000 రూపాయల చెక్కును ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా లబ్ధిదారుడు సహకరించిన వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి, మరియు నియోజకవర్గ ఇంచార్జి కే కే మహేందర్ రెడ్డి కి, మండల అధ్యక్షుడు హమీద్ కి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కురెల్లి రామచంద్రం,నాయకులు మాజీ సర్పంచ్ పూజం భూమరాజు, ఎర్ర కిషన్ గౌడ్,%ూ% రాజయ్య, నాంపల్లి, రాంరెడ్డి, సత్తయ్య, రాజయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణలో సర్వే అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలి




**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య..**

**హసన్ పర్తి మే27(మనవార్త ప్రతినిధి):** లైసెన్స్ సర్వేయర్ శిక్షణా కార్యక్రమంలో సర్వేకు సంబంధించిన అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని సాంకేతిక శిక్షణాభివృద్ధి కేంద్రం టిటిడిసి లో జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో లైసెన్స్ సర్వేయర్లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. శిక్షణ కార్యక్రమంలో సర్వే నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై నిర్వహిస్తున్న బోధనా తరగతులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బోధనా అంశాలను కలెక్టర్ విన్నారు. శిక్షణార్థులతో కలెక్టర్ సంభాషించారు. శిక్షణ కార్యక్రమం గురించి శిక్షణార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. శిక్షణకు సంబంధించిన మెటీరియల్ను కలెక్టర్ చేతుల మీదుగా అభ్యర్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ లైసెన్స్ సర్వేయర్లకు 50 రోజులపాటు నిర్వహించే శిక్షణ కాలంలో సర్వేకు సంబంధించిన అన్ని అంశాలపై పట్టు సాధించే విధంగా శిక్షణా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. సర్వేకు సంబంధించిన అంశాలపై శిక్షణార్థులకు 50 రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమం అనంతరం అభ్యర్థులకు పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఎలాంటి భూవివాదాలు పరిష్కరించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చింది అన్నారు. భూ వివాదాలు లేకుండా ఉండాలంటే ఫీల్డ్ సర్వే చేయడం ద్వారా సాధ్యమవుతుందన్నారు. శిక్షణ అనంతరం పరీక్షను నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి భూభారతి సర్వే చేసేందుకు అవకాశం లభిస్తుందన్నారు. భూ వివాదాల పరిష్కారానికి సర్వే రిపోర్ట్ ఎంతో ప్రాముఖ్యత ఉంటుందన్నారు. శిక్షణార్థుల హాజరు అన్ని రోజులపాటు అటెండెన్స్ పక్కాగా తీసుకోవాలన్నారు. శిక్షణ అనంతరం క్షేత్రస్థాయిలో బాగా పనిచేయాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే వాటిని గురించి నివృత్తి చేసుకోవాలన్నారు. సర్వే సంబంధించిన అన్ని విషయాలను తెలుసుకునే విధంగా తరగతులను మిస్ చేసుకోవద్దని అన్నారు. శిక్షణ తరగతులను సరిగ్గా వింటేనే ప్రాక్టికల్ గా చేసేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా ల్యాండ్ సర్వే రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం, నిర్మాణానికి ఇసుక ఉచితం



**వేములవాడ , మే 27 (మన వార్త ప్రతినిధి నందు రావు)** నియోజవర్గంలోని అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. మంగళవారం రెండో విడత క్రింద వేములవాడ అర్బన్ మండలంలోని ఆయా గ్రామాల ప్రజలకు 370 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉత్తర్వులు విప్, కలెక్టర్ తో కలిసి అగ్రహారం వద్ద ఉన్న ఫంక్షన్ హాల్ లో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. నియోజకవర్గం లో మొత్తం 3500 ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. వేములవాడ నియోజకవర్గం లోని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని ఉద్దేశంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని అదనంగా ఇవ్వాలని కోరానని దీంతో ఆయన వెంటనే స్పందించి 1750 మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారని గుర్తు చేశారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం త్వరితగతిన ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ లక్ష్యంగా పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు, రూ.20 వేల కోట్ల రైతు రుణమాఫీ, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు, తదితర పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని వివరించారు. పారదర్శకంగా ప్రభుత్వం నిధుల విడుదలలిప్రభుత్వం అందించే సహాయం గురించి ఏ అధికారి లేదా దళారి నుంచి పైరవి వంటి చేయాల్సిన అవసరం లేదని, ఎవరైనా డబ్బులు అడిగితే స్వయంగా ఫోన్ చేయాలని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదని కలెక్టర్ సూచించారు. లి4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయంఅనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, వేములవాడ అర్బన్ మండలంలో 370 మంది లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి ఉత్తర్వులు పంపిణీ చేశామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని,400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు,ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. లినిర్మాణాలకు ఇసుక ఉచితంలిఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో పూర్తి సహకారం ప్రభుత్వం నుంచి అందిస్తామని , నిర్మాణానికి అవసరమైన ఇసుక మండల కేంద్రాలలో అందుబాటులో పెడతామని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ఒక్కో దశలో అవసరమైన ఇసుక కోసం సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి తమ తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. రవాణా ఛార్జీలు చెల్లించాలని కలెక్టర్ సూచించారు. 30 రోజుల లోగా నిర్మాణ పనులను లబ్ధిదారులు ప్రారంభించని పక్షంలో మంజూరు చేసిన ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. నిరుపేదలకు పెట్టుబడి లేని పక్షంలో స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో పిడి హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్, ఎంపీడీఓ రాజీవ్ మల్హోత్రా, తహసిల్దార్, సంబంధిత అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రివర్గంలో, నామినేటెడ్ పోస్టుల్లో బీసీ జనాభా ప్రకారం పదవులు ఇవ్వాలని విజ్ఞప్తి



**-పొలాస నరేందర్ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం...**

**వేములవాడ , మే 27 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

బీసీ జనాభా దామాషా ప్రకారం పదవులు ఇచ్చే సంపూర్ణ అధికారం ప్రభుత్వానికి ఉన్నందున,కేబినెట్లో,నామినేటెడ్ పోస్టుల్లో అమలు చేస్తారని బీసీ వర్గాలు ఆశిస్తూ , ఎదిరిచూస్తున్నాయి,గత కొన్ని దశాబ్దాలుగా బీసీలు నిర్విరామంగా బీసీల హక్కుల సాధనకై సంఘటితంగా చేస్తున్న పోరాటాల ఫలితంగా,బీసీల్లో అవగాహన, ఐక్యత,చైతన్యం పెరగడంతో పాటుగా బీసీ వర్గాల నుంచి వచ్చిన ఒత్తిడులకు స్పందించి,ప్రభుత్వం తన హామీల్లో ప్రధాన బాగమైన సామాజిక కులగననను,రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో అధికారికంగా కులగణన సర్వేను చేపట్టి బీసీ జనాభా 46.3 శాతమని,ముస్లిం బీసీలు 10.3 శాతమని,మొత్తం బీసీ శాతం 56.6 శాతమని అదికారికంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని, కులగణన సర్వేలో తేలిన బీసీ జనాభా దామాషా ప్రకారం త్వరలో విస్తరించనున్న మంత్రివర్గంలో,ప్రభుత్వ నామినేటెడ్ పోస్టుల్లో పదవులను కేటాయించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక సంస్థలలో మరియు విద్య,ఉద్యోగాల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించే అధికారం రాష్ట్ర ప్రభుత్వంకు లేకపోవడంతో, రాష్ట్ర ప్రభుత్వం ఉభయ సభల్లో ఏకగ్రీవంగా తీర్మానం చేసి, గవర్నర్ ఆమోదంతో, పార్లమెంటులో బీసీ బిల్లుల ఆమోదం కొరకు కేంద్రానికి పంపిన విషయం విధితమే అని నరేందర్ అన్నారు. కానీ మంత్రివర్గ విస్తరణలో ,ప్రభుత్వ నామినేటెడ్ పోస్టుల్లో బీసీ జనాభా దామాషా ప్రకారం 56.6 శాతం బీసీలకు పదవులు కల్పించే సంపూర్ణ అధికారం రాష్ట్ర ప్రభుత్వంకు ఉన్నందున ,కేబినెట్లో , ప్రభుత్వ నామినేటెడ్ పోస్టులలో బీసీ జనాభా దామాషా ప్రకారం పదవులు కల్పించాలని ,సామాజిక న్యాయాన్ని పాటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని నరేందర్ కోరారు . బీసీ జనాభా దామాషా ప్రకారం పదవుల కేటాయింపు అమలు చేయడంలో ప్రభుత్వం వెనుకాడుతుండడం వలన బీసీ వర్గాలు నిరాశ,నిస్పృహకు లోనౌతున్నారని పొలాస నరేందర్ తన ఆవేదనను వ్యక్తపరిచారు. ఏది ఏమైనప్పటికి బీసీ జనాభా దామాషా ప్రకారం మంత్రివర్గ విస్తరణలో,ప్రభుత్వ నామినేటెడ్ పోస్టులలో బీసీలకు పదవులు కల్పించాలని బీసీ వర్గాలు ముక్త కంఠంతో ప్రభుత్వాన్ని కోరుచుండేనని నరేందర్ అన్నారు.


# నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉండాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య...**

**హసన్ పర్తి మే27(మనవార్త ప్రతినిధి):** ఖరీఫ్ సీజన్ లో రైతులు సాగు చేసేందుకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు,పురుగు మందులను సరిపోను విత్తన,ఎరువులు,పురుగుమందుల దుకాణాలలో అందుబాటులో ఉంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని లక్ష్మి ఫర్టిలైజర్స్, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తన,ఎరువులు, పురుగు మందుల నిల్వలు, విక్రయాలకు సంబంధించిన రికార్డులు,బిల్లు బుక్కులను కలెక్టర్ తనిఖీ చేశారు. గోదాములో నిల్వ చేసి ఉన్న విత్తనాలు,ఎరువులు, మందులను కలెక్టర్ పరిశీలించారు. ఈ-పాస్ మిషన్ వినియోగం గురించి విత్తన,ఎరువుల దుకాణాదారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణాలలో విత్తన,ఎరువులు,పురుగు మందుల నిల్వలకు సంబంధించిన స్టాక్ బోర్డులను పరిశీలించారు. పత్తి విత్తన ప్యాకెట్లకు ఉన్న లేబుల్స్ ను పరిశీలించారు. అదేవిధంగా పత్తి విత్తనాలకు సంబంధించి ఎన్ని రకాలు నిల్వ ఉన్నాయి, ఏ రకం ఎక్కువగా విక్రయిస్తున్నారనే వివరాలను దుకాణదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంటల సాగులో సస్యరక్షణ చర్యలకు డ్రోన్ల ద్వారా నానో యూరియాను చల్లే విధంగా రైతులను ప్రోత్సహించాలని దుకాణదారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, మండల వ్యవసాయ అధికారి అనురాధ, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# వయసేమో చిన్నది కానీ ఈ వికలాంగుడి మనసేమో పెద్దది



**వేములవాడ మే 27 ( మనవార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ ఇతను వేములవాడ లో 10 సంవత్సరాలనుండి ఒక అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారు మంగళవారం రోజున సద్గుణ రెడ్డి తన స్వంత అక్కల భావించుకున్న ఓదెల నరేష్ మంగళవారం తన పెళ్ళి రోజు సందర్భంగా వారి పేరు మీద అర్చన ఛేహించి తదనంతరం దాదాపు 30 మందికి అరటిపండ్లు పంపిణీ చేసారు సద్గుణ రెడ్డి 01-01-2021 రోజున కరీంనగర్ లో కళ భారతి లో నాకు పరిచయం అయ్యారు అప్పటి నుండి ఇప్పటి వరకు అక్క తమ్ముడు ల ఉన్నాము. మా ప్రేమాభిబంధం ఎప్పటికి ఇలానే ఉండాలని నరేష్ గుర్తు చేసుకున్నారు. భగవంతుడు వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి కుటుంబం సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని వికలాంగులు నరేష్ కోరుతున్నాడు.

# రాష్ట్ర అవతరణ వేడుకలను విజయవంతంగా నిర్వహిద్దాం




**హనుమకొండ మే27(మనవార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో విజయవంతంగా నిర్వహిద్దామని జిల్లా ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్ వై.వి.గణేష్ అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోనే కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్ వై వి గణేష్ మాట్లాడుతూ జూన్ రెండో తేదీన నిర్వహించే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అధికారులు సమన్వయంతో నిర్వహించాలన్నారు.వేడుకల ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్ మేన శ్రీను,జడ్పీ సీఈవో విద్యాలత, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె.నారాయణ, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అయ్యా నీ కాలు మొక్కుతా మా వడ్లు దిగుమతి చేసుకో



**నార్సింగి మే 27 (మన వార్తా ప్రతినిధి నరేందర్)** నార్సింగ్ మండల కేంద్రంలోని భాగ్యలక్ష్మి రైస్ మిల్లుకు మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం రాజపేట గ్రామానికి చెందిన రైతులు గ్రామంలోని పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తమ ధాన్యాన్ని విక్రయించారు, గత ఐదు రోజుల క్రితం నార్సింగ్ గ్రామానికి చెందిన భాగ్యలక్ష్మి రైస్ మిల్లు ధాన్యాన్ని తరలించారు, ధాన్యం తడిసిందని తరుగు ఇస్తేనే ధాన్యం దిగుమతి చేసుకుంటానని రైస్ మిల్ యజమాని శ్రీనివాస్ రైతులకు సూచించడంతో వారు రైస్ మిల్ కు చేరుకొని ఆరుగాలం కష్టపడి పండించిన పంట ధాన్యాన్ని తరుగు లేకుండా తీసుకోవాలని రైస్ మిల్ యజమాని కాళ్లు మొక్కిన కనికరించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, న్యాయం జరిగే వరకు జరిగేది లేదంటూ రైస్ మిల్ గేట్ ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు, ఆందోళన చేపట్టిన విషయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ దృష్టికి తీసుకుపోవడంతో స్పందించిన ఆయన రైతులకు న్యాయం చేయాలని లేకపోతే రైస్ మిల్ పై చర్యలు తీసుకోవాలని, జిల్లా సివిల్ సప్లై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు, స్పందించిన సివిల్ సప్లై అధికారులు స్థానిక తహసిల్దార్ కరీంకు న్యాయం చేయాలని ఎట్టి పరిస్థితుల్లో రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని ఆదేశాలు ఇవ్వడంతో స్పందించిన తహసిల్దార్ సంఘటన స్థలాన్ని చేరుకొని రైస్మిల్ యాజమానితో వివరాలను అడిగి తెలుసుకుని, రైతులకు న్యాయం చేయాలని తరుగు లేకుండా ధాన్యాన్ని సేకరించాలని ఆయన రైస్ మిల్ యాజమాన్యాన్ని సూచించడంతో అంగీకరించిన రైస్ మిల్ యాజమాన్యం తరుగు లేకుండా ధాన్యాన్ని సేకరించడంతో రాజిపేట గ్రామానికి చెందిన రైతులు కొనుగోలు కేంద్ర నిర్వాహకులు జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, సివిల్ సప్లై అధికారులు సురేష్ తో పాటు స్థానిక తహసిల్దార్ కరీం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# త్వరలో వరంగల్‌లో సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ ప్రారంభం



**హనుమకొండ మే27(మనవార్త ప్రతినిధి):** వరంగల్‌లో సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖను విజ్ఞప్తి చేశారు.గత పార్లమెంట్ సమావేశాల్లో సైతం వరంగల్ లో వెల్ నెస్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ త్వరలోనే వరంగల్ సెంటర్ ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలియజేశారని ఎంపీ వివరించారు.వరంగల్‌తో సహా దేశవ్యాప్తంగా 22 కొత్త సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్లను ప్రారంభించేందుకు ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపినట్లు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యకు అదనపు కార్యదర్శి పోలీ సింగ్ లేఖ రాసారు. ఈ సెంటర్ల పనితీరును ప్రారంభించేందుకు అవసరమైన పోస్టుల సృష్టికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ డీఓపీటీ నుండి ఆమోదం లభించిందని లేఖ లో పేర్కొన్నారు.అయితే,ఈ ప్రతిపాదనను ఆర్థిక అనుమతి కోసం ఆర్థిక మంత్రిత్వ శాఖలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎక్స్‌పెండిచర్ డీఓఈ కు పంపగా,కొన్ని వివరణలు కోరుతూ ఫైల్ పంపారని ఎంపీకి అదనపు కార్యదర్శి వివరించారు.ప్రస్తుతం ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ స్పష్టీకరణలపై పనిచేస్తోందని ఈ విషయం పరిశీలనలో ఉందని పేర్కొన్నారు. వరంగల్‌లో సీజీహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ ద్వారా వైద్య చికిత్సలు,వ్యాధి నిర్ధారణ తదితర సదుపాయాలు కలగడంతో ఉద్యోగులకు, పెన్షనర్లకు ఉద్యోగ కుటుంబాలకు వైద్య ఆరోగ్య సంబంధిత సౌకర్యం లభిస్తుందని తెలియజేశారు. జిల్లాలో వెల్ నెస్ సెంటర్ కొరకు కృషి చేస్తున్న ఎంపి డా. కడియం కావ్యకి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# తీర్థయాత్రలకు రైల్వే శాఖ ప్రత్యేక రైలు

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 27 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూన్ 14 వ తేదీ నుండి జూలై 13వ తేదీ వరకు రెండు ప్యాకేజీలుగా ప్రత్యేక రైళ్లను హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు ఐ ఆర్ సి టి సి టూరిజం జాయింట్ జనరల్ మేనేజర్ డి ఎస్ జి పి కిషోర్ ఒక ప్రకటనలో తెలిపారు. యాత్రకి సంబందించిన వివరాలు వెల్లడించారు.ప్యాకేజీ 1:- (గంగా రామాయణ పుణ్య క్షేత్ర యాత్ర-ఎస్సీజెడ్ బిజీ44) , ఈ యాత్రలో (కాశీ) వారణాసి / అయోధ్య / నైమిశారణ్య / ప్రయాగరాజ్ / శృంగవర్పూర్ ప్రాంతాలు దర్శించవచ్చు. ఈ యాత్ర జూన్ 14 వ తేదీన ప్రారంభమై 22 వ తేదీ వరకు ఉంట్టుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 16200 , 3 ఏసీ ధర 26500 , 2 ఏసీ ధర 35000 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్ , భువనగిరి , జనగాం , కాజీపేట , వరంగల్ , మహబూబాద్ , డోర్నకల్ , ఖమ్మం , మధిర , విజయవాడ , ఏలూరు , రాజమండ్రి , సామర్లకోట , తుని , దువ్వాడ , పెందుర్తి ,సౌకర్యాలు: రైలు , బస్సు , హెూటల్ , అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం , భోజనం మరియు రాత్రి భోజనం) , వాటర్ బాటిల్ మరియు టూర్ ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు , (అదనపు ఖర్చు లేదు) , ప్రయాణ బీమా , ఇన్సూరెన్స్ అలాగే రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగ ఉచితం. ప్రతి రైలు లో 718 మంది ప్రయాణికులు ఉంటారు. ప్రతి 70 మందికి ఇద్దరు కోర్డినెటర్లు అందుబాటులో ఉండి అన్ని సావకార్యాలు సమ కురుస్తారు. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలి అనుకునే వారు వివరాలకు 9701360701 , 9281030712 , 9281495845 , 9281030749 , 9281030750 లకు సంప్రదించాలని మరిన్ని వివరణలకు వెబ్సైట్ ని సంప్రధించాలని డి.ఎస్.జి.పి కిషోర్ జాయింట్ జనరల్ మేనేజర్ ఐఆర్సిటిసి టూరిజం వారు తెలిపారు.

# నెలకోసారి సిరిసిల్లకు వచ్చే కేటీఆర్ కు ప్రోటోకాల్ ఎందుకు



**గంభీరావుపేట. మే 27 మన వార్త ప్రతినిధి.**

మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ ప్రజలు నిన్ను గెలిపించింది ప్రజా సమస్యలు తీర్చడానికా? ఫారన్ టూర్లు పోవడానికా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి పోటో పెట్టని మీరు ప్రోటోకాల్ గురించి మాట్లాడడం సిగ్గుచేటు.ప్రజల్లో ఉండని నాయకుడికి ప్రోటోకాల్ ఎందుకు?.. బిఆర్ఎస్ లీడర్లు సైతం ఆలోచన చెయ్యాలి ఎన్నికల్లో గెలవకపోయిన అధికార పార్టీ నేతగా..ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలే తన ప్రోటోకాల్ గా పనిచేస్తున్న వ్యక్తి కేకే మహేందర్ రెడ్డి.కేటీఆర్ ఎమ్మెల్యే గా గెలిచి బాధ్యత మరిసి గాలికి తిరుగుతుంటె..ప్రజల పట్ల తనకున్న బాధ్యతను నిర్వసిస్తున్న నేత కేకే ఒక ప్రభుత్వ కార్యాలయాన్ని పార్టీ నేతలకు,బర్త్డే పార్టీలకు,మందు పార్టీలకు ఉపయోగించుకుంటున్న మీరా ప్రోటోకాల్ గురించి మాట్లాడేది గంభీరావుపేట్ మండల కేంద్రంలో మంగళవారం ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మాట్లాడిన నాయకులు ప్రజాస్వామ్య బద్ధంగా గెలిచిన కేటీఆర్ ప్రజల మధ్యలో ఉండకుండా ఎక్కడున్నడు కేటీఆర్ ప్రజాసౌమ్య బద్దంగా గెలవలేదు..అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎన్ని ఆగడాలు చేసిండో అందరికీ తెలుసు కోట్ల రూపాయలు, కోటరు సీసాలు పంచి గెలిచిన మీరు ప్రజాసౌమ్యం గురించి మాట్లాడం సిగ్గుచేటు.రాజ్యాంగ బద్దంగా కేటీఆర్ గెలవ లేదు..ప్రజాసౌమ్య బద్దంగా గెలిస్తే ప్రజల్లో ఉండాలి.. ఫారన్ టూర్లు ఎందుకు బాధ్యతలు మరిసి గాలికి తిరిగితే బాధ్యత గుర్తుచేసినా వ్యక్తి కేకే మహేందర్ రెడ్డి ఎన్నికల్లో పోటీ చేసి ఓడి పోయినప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి కృషి చేస్తున్నారు.ఎన్నికల్లో గెలవకపోయినప్పటికీ అధికార పార్టీ నాయకుడిగా ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనతో అధికారులతో సమన్వయం చేస్తూ ప్రజల్లో ఉంటున్న వ్యక్తి కేకే మహేందర్ రెడ్డి.ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు అండగా ఉంటే బిఆర్ఎస్ నేతల కళ్ళు మండుతున్నాయి.ప్రోటోకాల్ గురించి బీఆర్ఎస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటు ప్రభుత్వ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ బిఆర్ఎస్ నాయకులకు అడ్డగా మారింది బర్త్డే పార్టీలకు,మందు పార్టీలకు అడ్డగా మారింది... ఏ ప్రోటోకాల్ ప్రకారం బిఆర్ఎస్ పార్టీ నాయకుల అడ్డగా మారింది .ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి పోటోను ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో పెట్టకపోవడం బాధాకరం ప్రోటోకాల్ గురించి మాట్లాడే గులాబి నేతలకు ఈ విషయంలో ప్రోటోకాల్ గుర్తుకు రాలేద ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో సిఎం రేవంత్ రెడ్డి పోటో పెట్టకపోతే కాంగ్రెస్ నేతలందరూ కదిలోచ్చి మేమే పెడతాం అధికారిక కార్యక్రమాల్లో కేసీఆర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నప్పుడు ఎక్కడకి పోయింది ఈ ప్రోటోకాల్.ప్రజలకు అందుబాటులో లేని నాయకుడికి ప్రోటోకాల్ ఎందుకో గులాబీ నేతలు చెప్పాలి.తదితరులు పాల్గొన్నారు


# గోరక్షణ చట్టాన్ని అమలు చేయాలి బీజేవైఎం మండల నాయకులు



**నార్సింగ్ మే 27 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో బీజేవైఎం మండల అధ్యక్షులు నేనావత్ అశోక్ ఆధ్వర్యంలో గోరక్షణ చట్టాన్ని అమలు చేయాలని ఏఎస్ఐ కాజా మిస్బావుద్దిన్, ఆర్ఐ శ్రీధర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టితో మొదలుకుని పర్యావరణ పరిరక్షణ, వ్యవసాయంతో పాటు మానవాళి ఆరోగ్య రక్షణకు గోమాత ఆధారం అలాంటి గోవులను ప్రస్తుతం విచ్చలవిడిగా వధించి మాంసాహారంగా ఉపయోగించుకుంటున్నారు. ముఖ్యంగా బక్రీద్ సందర్భంగా ఈ గోవధ మరీ రెట్టింపు స్థాయిలో జరుగుతోంది. చట్టాన్ని అమలు చేయవలసిన ప్రభుత్వ యంత్రాంగం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుదన్నారు. ఇప్పటికైనా గోహత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గో హత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని బీజేవైఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు యెన్నం లింగారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు సత్యపల్ రెడ్డి, లక్ష్మన్, నర్సింలు, గురుపదం, రమేష్, హరిబాబు, నితిన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా తూప్రాన్ మండలం వెంకటాయపల్లి గ్రామంలో పోస్ట్ ఆఫీస్ ప్రారంభించిన ఎంపీ రఘునందన్ రావు




**-జూన్ 2న కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ పెడుతుందని హాట్ కామెంట్స్..**

**తూప్రాన్ మే 27(మన వార్తా ప్రతినిధి.వి. ఆంజనేయులు గౌడ్)** తూప్రాన్ మండలం వెంకటాయపల్లిలో తపాలా కార్యాలయాన్ని మెదక్ ఎంపీ రఘునందన్ రావు మంగళవారం ప్రారంభించారు.తపాలా సేవలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ కోరారు. అనంతరం మీడియాతో కల్వకుంట్ల కవితపై హాట్ కామెంట్స్ చేశారు.ఈ రాష్ట్రంలో దేవుళ్ళు ఉన్నారా దయ్యాలు ఉన్నాయా అనే లేనిపోని పంచాయతీలను నడుస్తున్నాయన్నారు.ఎవరింట్లో దేవుడు ఉన్నారు ఎవరింట్లో దయ్యాలు ఉన్నాయి. దేవుడు దయ్యం ఎందుకయ్యాడు. పదేళ్లు ఎంపీగా చేసినప్పుడు దేవుడు ఎందుకయ్యాడు. చీమలు పెట్టిన పుట్టలకు పాములు వచ్చినట్లు 1200 మంది తెలంగాణ యువకులు అమరుల తెచ్చుకున్న తెలంగాణలో వచ్చిన ఫలితాలను ఒక కుటుంబం మాత్రమే అందుకున్నదని ఎద్దేవా చేశారు. పదేళ్ల తర్వాత ప్రజలు మంచి గుణపాఠం చెప్పి ఇంట్లో కూర్చుని పెడితే ఇప్పుడు ఇంట్లో ఒకరినొకరు తిట్టుకున్నట్టు చేసుకుంటూ టిఆర్ఎస్ పార్టీ ఖాళీ అయ్యే ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో నాతో కొట్లాడితే నా బిడ్డ దగ్గరికి పొండి అని వాళ్లది వాలే గ్రూప్ పంచాయతీలు పెట్టుకుంటున్నారన్నారు.తండ్రికి బిడ్డకు మధ్యవర్తులు ఎందుకన్నారు.నాయకులకు తండ్రి కొడుకు అల్లుడు ఎవరికీ పడకపోతే కూతురు దగ్గరికి పోయే విధంగా కొత్త కుంపటి పెడుతున్నారని ఆరోపించారు.కవిత ఆల్రెడీ మెంటల్ గా ఫిక్స్ అయిందని, సొంత ఎజెండా పెట్టుకుందామని అక్క షర్మిల చేసినట్లు పాదయాత్ర చేద్దామని ఓ కొత్త పార్టీ పెట్టుకుందామని కవిత డిసైడ్ అయినట్టు కనిపిస్తుందన్నారు.జూన్ రెండో తేదీన కవిత కొత్త పార్టీ పెట్టె ఆలోచన కనిపిస్తుంది అన్నారు.అన్నా చెల్లెలు కొత్త పార్టీ పెట్టుకుంటే పక్క రాష్ట్రంలో ఏం జరిగిందో చూసామన్నారు .ఇక్కడ కూడా అదే జరుగుతుందన్నారు. కొన్ని రోజులు పార్టీ పెడతారు పాదయాత్ర చేస్తారు, షర్మిల అక్క అన్నది కదా పాదాల మీదే నడిచే యాత్ర పాదయాత్ర అని ఇక్కడ కూడా అలానే ఉంటది అన్నారు.సామాజిక తెలంగాణలో మహిళలకు అన్యాయం జరిగిందని చెల్లె కవిత మాట్లాడితే బాధగా ఉందన్నారు.నాయనా క్యాబినెట్లో మహిళలకు మంత్రి పదవిలోకి తీసుకోకపోతే నాకు ఎంపీ పదవి వద్దు నాయనా అని నాయనకి చెప్పినట్టు నేను ఎక్కడా చూడలేదు.ఒక బీసీ బిడ్డ అయిన ఈటల రాజేందర్ ను అర్ధరాత్రి మంత్రి పదవి నుంచి తొలగించి తప్పుడు కేసులు పెట్టినప్పుడు నాయనా ఇది మంచి పద్ధతి కాదు అని చెప్పలేదు. కొత్త పార్టీ పెట్టడానికి కవిత మెంట ల్ గా ఫిక్స్ అయినట్టు కనిపిస్తుందని ఎంపీ రఘునందన్ రావు జోస్యం చెప్పారు. బహుశా లాంఛనంగా జూన్ రెండో తేదీన పార్టీ పెట్టడం పాదయాత్ర ప్రారంభించడం జరుగుతుండొచ్చు అన్నారు.

# నిరుద్యోగ యువతీ యువకులకు గొప్ప సదవకాశం




**- -జిల్లా ఉపాధి కల్పనాధికారి పి. సాహితి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 27 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను కల్పించుటకు జిల్లా ఉపాధి కల్పన శాఖ ఆధ్వర్యంలో అపోలో ఫార్మసీ హైదరాబాద్ లోటస్ కంపెనీ హైదరాబాద్ వారు 130 పోస్టులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి పి. సాహితి తెలిపారు. అర్హతలు:- (డి ఫార్మసీ - బీఫార్మసీ -ఎం ఫార్మసి అలాగే పిసీఐ , వితౌట్ పిసిఐ ఎస్ఎస్సి ఓఆర్ ఎబో మరియు ఐటిఐ ఎలక్ట్రానిక్స్ , డిప్లమా ఎలక్ట్రానిక్ ) ఆసక్తి గల యాదాద్రి భువనగిరి జిల్లా నిరుద్యోగ యువతీ యువకులు తమ బయోడేటా లేదా రెస్యూమ్ తోపాటు విద్యార్హతల సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో జిల్లా ఉపాధి కల్పన అధికారి కార్యాలయం రూమ్ నెంబర్ యఫ్-8 మొదటి అంతస్థు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయము న్యూ కలక్టరేట్, యాదాద్రి భువనగిరి జిల్లా నందు తేది 29-05-2025 న ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూలకు హాజరు కావల్సిందిగా కోరనైనది.

# నియోజకవర్గంలో మీ మంత్రి చేసిన అభివృద్ధి ఏది



**–బీ జే వై ఎం జిల్లా అధికార ప్రతినిధి కైలాసకోటి గణేష్..**

**జమ్మికుంట, మే 27( మన వార్త ప్రతినిధి ):** బీ జే వై ఎం ఆద్వర్యంలో పట్టణంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా అధికార ప్రతినిధి కైలాసకోటి గణేష్, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు రాచపల్లి ప్రశాంత్ మాట్లాడుతూ జమ్మికుంట రైల్వే స్టేషన్ యొక్క అభివృద్ధికి ఆధునీకరణకు సంబంధించిన ప్రతిపాదన రైల్వే మంత్రి కి పంపినట్లు మే 22 న స్వయంగా కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ప్రకటించింది మన అందరికీ తెలిసిందే, కానీ జమ్మికుంట కాంగ్రెస్ యువజన నాయకులు అవగాహన లేకుండా కేంద్ర మంత్రి చిత్రపటానికి వినతి పత్రం ఇచ్చినట్లు కేవలం మీడియాలో తన ఉనికిని కాపాడుకోవడం కోసం ఇలాంటి చిల్లర పనులు చేస్తున్నారని దీన్ని ఒక హాస్యాస్పద చర్యగా భావిస్తున్నాం అని విమర్శించారు.వరంగల్ నుంచి వయా హుజూరాబాద్ మీదుగా కరీంనగర్ నేషనల్ హైవే రోడ్ ను బండి సంజయ్ తీసుకువచ్చింది కాంగ్రెస్ నాయకులకు కనపడటం లేదా అని ప్రశ్నించారు.ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని ప్రసాదం స్కీంలో భాగంగా అభివృద్ధి చేసే బాధ్యత పూర్తిగా నాది అని కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలుపడం జరిగిందని,హుజూరాబాద్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామ పంచాయతీకి సిసి రోడ్, డ్రైనేజీ, సానిటేషన్ కి నిధులు కేంద్ర ప్రభుత్వమే నిధులు ఇస్తుంది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా ఒక్క ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇవ్వలేదని,15000 రైతుబంధు ,విద్యార్థినులకు స్కూటీ ,మహిళలకు 2500 రూపాయలు ఇవ్వలేదని, రెండు వేల ఫించన్ నాలుగు వేలకు పెంచలేదని ,కనీసం ఒక కొత్త ఫించన్ కూడా ఇవ్వలేని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ ఉనికి కోసం చిల్లర రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. మొదటిసారి ఎమ్మెల్యే గా గెలిచి మంత్రి పదవిలో ఉన్న ప్రస్తుత జిల్లా మంత్రి నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశారో ,గెలిచి మంత్రి పదవి వచ్చిన తర్వాత ఇంతవరకు నియోజకవర్గానికి ఎందుకు రాలేదు దీనికి యువజన కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవర్తి అఖిల్, పసునుటి శివ నాగరాజు, శ్రీవర్తి ప్రవీణ్, సిరియాల విజయ్, గణేష్, శ్రీనివాస కార్తీక్, శివ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణి మంగ భవాని ఇంటిని సందర్శించిన జిల్లా కలెక్టర్ హనుమంత రావు



**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 27 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం శుంకిశాల గ్రామంలోని గర్భిణి మంగ భవాని ఇంటిని మంగళవారం రోజు సందర్శించిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మకు భరోసా కింద భవాని ఆరోగ్యం ఎలా ఉంది అంటూ ఆరా తీశారు. సమయానికి భోజనం చేస్తున్నవా అంటూ ఆప్యాయంగా పలకరించారు. సమయానికి మందులు వేసుకోవాలని మంగకు సూచించారు. ఈ సమయంలో మరి జాగ్రతగా ఉండాలని సూచించారు. నీవు మంచి ఆహారం తీసుకుంటే పుట్టే బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. మంగ కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి సమయంలో ఎలాంటి టెన్షన్స్ లేకుండా ఉండాలని ఆమెకు సూచించారు. న్యూట్రిషన్ కిట్ ని అపర్ణ కి అందజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు ఆరోగ్య దాయకం , లాభదాయకం మన్నారు. పైసా ఖర్చు లేకుండా , ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకరావటం దగ్గర ఉండి కాన్పు చేయడమే కాకుండా తల్లి బిడ్డలకు సరిపడా మందులు , బిడ్డకు వాక్సిన్లు ఇవ్వడమే కాకుండా తల్లి బిడ్డని 102 వాహనం ద్వారా ఇంటి దగ్గర దింపే సదుపాయం ఉందని అధికారులు తెలిపారు. హిమోగ్లోబిన్ శాతం పెంచే ఆహారం పదార్థాలు అనగా ఆకుకూరలు మెంతి , తోటకూర , పుంటికూర ,పప్పు తో ఆకుకూర కనీసం వారానికి రెండుసార్లు తీసుకోవాలన్నారు. గ్లాస్ పాలు కొంచెం కొబ్బరి ముక్క (ఎండినది,పచ్చిది) తోపాటు పల్లీలు బెల్లంతో కలిపి , ఖర్జూర , డ్రైఫ్రూట్స్ తీసుకోవాలని తెలిపారు.మరీ తక్కువగా ఉంటే తప్పని సరిగా అయితే ఐరన్ ట్యాబ్లెట్స్ లేదా ఇంజక్షన్ రూపంలో డాక్టర్ పర్యవేక్షణలో సూచనమేరకు తీసుకోవాలన్నారు. దీనితో ఇమ్మ్యూనిటి పెరిగి మానసిక శరీర ఎదుగుదల ఉంటాయి..కాన్పు తర్వాత గంటలోపు ఇవాల్సిన ముర్రు పాలు ప్రాముఖ్యత గురుంచి అవగాహన కల్పించారు. ప్రతి నెలలో ఒకరోజు జిల్లా వ్యాప్తంగా అమ్మకు భరోసా జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా చూడడం , తద్వారా డబ్బు ఖర్చుకాకుండా నాణ్యమైన వైద్యసేవలు అందించడమే కాకుండా తల్లి బిడ్డల ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. సాధారణ కాన్పులు అయేలా చూడాలి.గృహ సందర్శనాలు చేయాల్సిన అంగన్వాడీ టీచర్ , ఆశాలు , ఏ ఎన్ ఎం లు తరుచుగా గర్భిణీ స్త్రీల ఇండ్లను సందర్శించాలని సూచించారు.


## హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం సోదరులకు అభినందనలు హజ్ యాత్ర చాలా పవిత్రమైనది



**-ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి...**

**హనుమకొండ మే27(మనవార్త ప్రతినిధి):** హైదరాబాద్ లోని హజ్ హౌస్ లో హజ్ కమిటి చైర్మెన్. కుసురు పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన హజ్ యాత్రీకుల వీడ్కోలు కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అధితిదిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలకు ఎన్నో సదుపాయాలు కల్పిస్తున్నదని, హజ్ యాత్ర చాలా పవిత్రమైనదని హజ్ యాత్రికులకు ప్రత్యేకమైన రాయితీ ప్రభుత్వం తరుపున అందిస్తున్నదని,ఇట్టి అవకాశాన్ని మైనార్టీ ప్రజలు అందరు వినియోగించుకోవాలని కోరారు.. అంతకు ముందు హజ్ యాత్రకు వెళ్లేవారిని అందరిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అబూబకర్,అద్వకేట్ ముదస్సార్,బియబాని,వరంగల్ జిల్లా మైనారిటీ కమిటీ ప్రెసిడెంట్ అజిజ్ మీర్జా బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ నలుగురికి మంత్రి పదవి ఫిక్స్..!



**ఆశావహులకు అధిష్టానం బిజిగింపులు..!!**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 27 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణ అన్నీ అనుకున్నట్లుగా జరిగితే 10 రోజుల్లో కేబినెట్ విస్తరణ జరిగే అవకాశం ఉన్నది. ప్రస్తుతం 4 స్థానాలను భర్తీ చేసి మిగతా రెండు పదవులను పెండింగ్‌లో పెట్టేందుకు అధిష్టానం మొగ్గుచూపినట్టు సమాచారం.సామాజిక సమీకరణల నేపథ్యంలో మంత్రి పదవులు ఇవ్వడం సాధ్యం కాని పలువురు ఆశావహులకు పార్టీ పదవులు ఇవ్వాలని నిర్ణయంతీసుకున్నట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఈ మేరకు సదరు లీడర్లను పార్టీ పెద్దలు బుజ్జగిస్తున్నారు. ఒక వేళ ఆ లీడర్లు సంతృప్తి చెందక పేచీ పెడితే..విస్తరణ వాయిదా వేసి స్థానిక ఎన్నికల తర్వాత చేపట్టాలనే నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది.ఒకేసారి రెండు జాబితాలుఏడాదిన్నర కాలంగా పలు కారణాల వల్ల కేబినెట్ విస్తరణ వాయిదా పడుతూ వస్తున్నది. రెండు రోజులుగా ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్..కేసీ వేణుగోపాల్‌తో అటు పార్టీ పదవులు , ఇటు కేబినెట్ విస్తరణపై చర్చలు జరిపారు. ఒకేసారి రెండు జాబితాలను ప్రకటించాలని భావిస్తున్నారు. మంత్రి పదవులు దక్కని వారికి పార్టీ పదవులు ఇచ్చి సంతృప్తి పరచాలని భావిస్తున్నట్టు తెలిసింది. అందుకు ఆశావహుల నుంచి వచ్చే అభిప్రాయాలను బట్టి విస్తరణ ఆధారపడి ఉంటుందని టాక్. అసంతృప్తి వ్యక్తమైతే స్థానిక ఎన్నికల తర్వాతే మంత్రి వర్గ విస్తరణ చేపట్టేందుకు ప్లాన్ చేస్తున్నట్టు తెలిసింది. లేదంటే అలకలు , అసంతృప్త నేతలు ఎన్నికల్లో సహాయ నిరాకరణ చేపడితే పార్టీ విజయానికి ఇబ్బందిగా మారే ప్రమాదం ఉంటుంది.ఆ నలుగురు ఫైనల్.కేబినెట్ విస్తరణపై సీఎం రేవంత్ ఏఐసీసీ నేత కేసీ వేణుగోపాల్‌తో సుదీర్ఘంగా మంతనాలు జరిపారు. సామాజిక వర్గాల వారీగా మంత్రి పదవులు ఆశిస్తున్న ఎమ్మెల్యేల వివరాలను సేకరించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి సుదర్శన్ రెడ్డి పేరు దాదాపుగా ఖరారైంది. బీసీ సామాజిక వర్గం నుంచి వాకిటి శ్రీహరి , మైనార్టీ నుంచి ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్ , ఎస్సీ నుంచి వివేక్ పేర్లను ఎంపిక చేశారని తెలుస్తున్నది. బీసీ సామాజిక వర్గం నుంచి మరొకరికి మంత్రి ఇవ్వాలని డిమాండ్ వస్తుండటంతో ఆ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ ఎమ్మెల్యేల జాబితాను అధిష్టానం పరిశీలించినట్టు టాక్.కేసీ వేణుగోపాల్ బుజ్జగింపులు.రెడ్డి సామాజిక వర్గం నుంచి రాజగోపాల్ రెడ్డి , మల్ రెడ్డి రంగారెడ్డి మంత్రి పదవి కోసం పోటీ పడుతుండటంతో వీరిలో ఒకరికి డిప్యూటీ స్పీకర్ , మరొకరికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలనే నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తున్నది. కానీ , తనకు డిప్యూటీ స్పీకర్ పోస్టు వద్దని మల్‌రెడ్డి రంగారెడ్డి ఇప్పటికే తన అభిప్రాయాన్ని సీఎం రేవంత్ రెడ్డికి చెప్పినట్లు టాక్. కానీ , మరోసారి ఆయన్ను బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలిసింది. అలాగే రాజగోపాల్ రెడ్డికి కేసీ వేణుగోపాల్ స్వయంగా ఫోన్ చేసి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఆఫర్ చేసినట్టు ప్రచారం జరుగుతున్నది. వీలైతే రాహుల్‌తోనూ మాట్లాడించే అవకాశం ఉన్నట్టు టాక్. ఒకవేళ రాజగోపాల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి తీసుకునేందుకు ఒప్పుకుంటే విస్తరణ త్వరగా పూర్తవుతుందని పార్టీ సీనియర్లు అభిప్రాయ పడుతున్నారు.ఎస్టీలకు చీఫ్ విప్ లేదా డిప్యూటీ స్పీకర్.మంత్రి వర్గంలో ఎస్టీ లంబాడాలకు ప్రాతినిధ్యం లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆ వర్గానికి మంత్రి పదవి దక్కడం కష్టమనే అభిప్రాయాలు వ్యక్త మవుతున్నాయి. దీంతో పార్టీలో సీనియర్ ఎమ్మెల్యేగా ఉన్న బాలు నాయక్‌కు కేబినెట్ హోదాతో సమానంగా ఉండే డిప్యూటీ స్పీకర్ లేదా చీఫ్ విప్ పదవి ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. భవిష్యత్‌లో జరిగే కేబినెట్ పునర్ వ్యవస్థీకరణలో లంబాడాలకు మాత్రం మంత్రి పదవి ఇస్తామనే హామీని ఏఐసీసీ ఇచ్చినట్టు తెలుస్తున్నది.

# పెద్దమ్మ గడ్డ పిహెచ్సి ని ఆకస్మిక తనిఖీ చేసిన డాక్టర్ అప్పయ్య




**హనుమకొండ మే27(మనవార్త ప్రతినిధి):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాలుగో డివిజన్ లో వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి హనుమకొండ డాక్టర్ ఏ అప్పయ్య పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెదమ్మ గడ్డ ను ఆకస్మికంగా సందర్శించారు,హాజరు పట్టిక, సేవల పనితీరు ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని, ఆసుపత్రికి వచ్చిన వారితో మర్యాదగా వ్యవహరించాలని, వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకుని అనుగుణంగా చికిత్స అందించాలన్నారు.అనంతరము పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో నిర్వహిస్తున్న డ్రై డే కార్యక్రమాన్ని సందర్శించడం జరిగినది.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ దోమల పుట్టకుండా,కుట్టకుండా జాగ్రత్తలు తీసుకునే విధంగా ప్రజలకు అవగాహన కలిగించాలని వారములో రెండు దినము లు మంగళవారం,శుక్రవారం,రోజున డ్రైడే కార్యక్రమం నిర్వహించాలని డ్రై డే ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయాలన్నారు.రాబోయే వర్షకాలంలో వచ్చేటువంటి వర్షాకాల వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన చేయాలని , నగరపాలక సిబ్బందితో సమన్వయంతో పనిచేయాలన్నారు.గత సంవత్సరం పెద్దమ్మ గడ్డ ఆరోగ్య కేంద్ర పరిధిలో14 డెంగీ పాజిటివ్ కేసులు నమోదయాయని కాబట్టి సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎపిడమిక్ మరియు కీటక జనిత వ్యాధులకు సంబంధించిన నోడల్ పర్సన్లు మరింత శ్రద్ధగా అందరిని సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు.మలేరియా డెంగ్యూ, రాపిడ్ టెస్ట్ కిట్లు మరియు అవసరమైనటువంటి మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.నర్సింగ్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం.జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పట్టణ ఆరోగ్య కేంద్రాలు బస్తీ దవాఖానాల్లో పనిచేస్తున్న నర్సింగ్ ఆఫీసర్లతో ఈరోజు కలెక్టరేట్ లోని సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లాలోని ఆరు 24/7 పీహెచ్సీలలో మెరుగైన మాత శిశు సంక్షేమ సేవలు అందించే విధంగా తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని,అవసరమైన చోట నర్సింగ్ ఆఫీసర్స్ ను ఎంఎన్ఓ లను డిప్యూటేషన్ పై పంపించడం జరిగిందని వారు మెరుగైన సేవలందించేలా వైద్యాధికారులు సిబ్బందితో కలిసి కృషి చేయాలన్నారు.ఆసుపత్రికి వచ్చేటువంటి వారి యొక్క వివరాలను,వారికి అందించిన చికిత్స వివరాలను,పంపిణీ చేసిన మందుల వివరాలను,ఫాలో అప్ సేవలను,వ్యాక్సిన్ లభ్యత, భద్రత తదితర అంశాలను ఫార్మసీ ఆఫీసర్ తో కలిసి నిర్వహించాలన్నారుయ,ఎన్సి డి రీ స్క్రీనింగ్,గర్భిణీ స్త్రీలకు అవసరమైన పరీక్షలు నిర్వహించడం అలాగే వారిని సాధారణ ప్రసవాలకు ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా కౌన్సిలింగ్ చేయాలన్నారు.ఆరోగ్య మహిళ, మేటర్నిటీ మాట్రిటీ క్లినిక్ లక్ష్యాలను పూర్తి చేయాలని, తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతుల గురించి అవగాహన కలిగించాలని,ఈ కార్యక్రమంలో వీరితోపాటుగా ఎన్ సి డి స్టేట్ కోఆర్డినేటర్ సత్యేంద్రనాథ్,ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఇక్తాదార్ అహ్మద్, జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి జిల్లాలోని నర్సింగ్ ఆఫీసర్లు పాల్గొనడం జరిగింది.

# ఈ నెల 31 న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వర్ణామృత ప్రాసన



**జమ్మికుంట, మే 27( మన వార్త ప్రతినిధి ):** శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి వారి మంగళ శాసనాలతో సమాజ సేవలో భాగంగా వికాస తరంగిణి జమ్మికుంట శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని వెంకటాద్రి నగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం (కొత్త మార్కెట్ దగ్గర) లో ఈ నెల 31 న స్వర్ణామృత ప్రాసన కార్యక్రమం ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు జమ్మికుంట వికాస తరంగిణి శాఖ తెలిపారు.ఆరు నెలల నుండి 16 సంవత్సరాల పిల్లలకు ప్రతినెల పుష్యమి నక్షత్రం రోజున (ఉచితంగా డోసు )స్వర్ణామృత ప్రాసన హ్యూమినిటీ డెవలప్మెంట్ , జ్ఞాపక శక్తిని, మాటలు సరిగా రావడానికి, జీర్ణక్రియను, మరియు రోగనిరోధక శక్తిని మెరుగుపరచడానికి డోస్ ఇవ్వనున్నట్లు చెప్పారు. జమ్మికుంట పరిసరాలలో ఉన్న చిన్నపిల్లల తల్లిదండ్రులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని జమ్మికుంట వికాస తరంగిణి డింగరి హరికృష్ణ ఆచార్యులు, అంతం రాజిరెడ్డి, ముక్క జితేందర్ గుప్తా, శీలం శ్రీనివాస్, పుల్లూరి ప్రభాకర్ రావు, ముస్కే వీరరాజ్, తిరునహరి సురేష్ బాబు, నాగపురి విజయ్, రామిని శ్రీనివాస్ కోరారు. అవసరం ఉన్న తల్లిదండ్రులు 9989509999, 7893426429, ఈ నంబర్లకు ఫోన్ చేసి పేరును నమోదు చేసుకోవాలని కోరారు.

## మదన వేణుగోపాల స్వామికి పంచామృత అభిషేకాలు



**-కన్నుల పండుగగా స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణ మహోత్సవం..**
**-సాయంత్రం స్వర్ణగిరి శ్రీనివాసునికి తిరువీధి ఉత్సవ సేవ..**
**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 27 / మన వార్త జిల్లా ప్రతినిధి**

అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ఆలయ అర్చకులు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. అమావాస్య ని పురస్కరించుకొని శ్రీ సుదర్శన నరసింహ ఇష్టి హవనంను నిర్వహించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రంలో కృత్తికా నక్షత్రం పురస్కరించుకొని శ్రీ మదన వేణుగోపాల స్వామి వారికి పంచామృత అభిషేకాన్ని ఆలయ అర్చక స్వాములు నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీ స్వామివారి కల్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## ఉత్తమ ఉద్యోగిగా పేరు తెచ్చుకోవాలి



**-ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఉత్తమ లక్షణాలను అలవర్చుకోవాలి...**
**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 27 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఉత్తమ ఉద్యోగిగా పేరు తెచ్చుకోవాలి..ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఉత్తమ లక్షణాలను అలవర్చుకోవాలి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం రోజు కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టరేట్ పర్యవేక్షకులు జగన్ మోహన ప్రసాద్ ఆధ్వర్యంలో 30 మంది జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగికి ఉండవలసిన లక్షణాలపై రెవెన్యూ విశ్రాంత ఉద్యోగి సురేష్ తో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి లతో కలిసి కలెక్టర్ పాల్గొని ప్రభుత్వ ఉద్యోగి విధి విధానాలను తెలియజేసారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 10.30 గంటలనుండి సాయంత్రం 5 గంటలవరకు విధులు నిర్వర్తించాల్సి ఉన్నా 24 గంటలపాటు ప్రభుత్వ ఆధీనంలో ఉన్నట్లేనని , పనుల విషయంలో నావల్ల కాదు , లేదు , నేను చేయలేను వంటివి మరచి పోవాలన్నారు. నిత్య విద్యార్థిగా ప్రతిదీ తెలుసుకుంటునే , తోటి వారికి కూడా తెలియజేస్తూ పరిణితి సాధించాలని , ఉన్నతాధికారుల మన్ననలు పొందాలన్నారు. రెవెన్యూ అధికారిగా ముద్ర పడాలంటే రెవెన్యూ లోని సెక్షన్స్ అన్ని తెలుసుకొని ఉండాలన్నారు. ప్రతి ఒక్కరూ పి.ఆర్.రిజిస్టర్ నిర్వహించాలని తద్వారా ప్రతి ఫైల్ పై పట్టు సాధించ గలుగుతారన్నారు. ప్రభుత్వ ఉద్యోగి హుందాగా ఉంటూ వ్యతిరేక భావనలు విడనాడుతూ పాజిటివ్ దృక్పథం పెంపొందించుకోవాలన్నారు. రెవెన్యూ ఏ సిటీ లపై పూర్తి అవగాహన పొందాలని , తెలియని విషయాలు అడిగి తెలుసుకోవాలని పొరపాట్లు చేయరాదన్నారు.

## మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి



**-యువత, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా చూడాలి...**
**-అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి...**
**ములుగు మే 27 మనవార్త**

మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, యువత, విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడకుండా చూడాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి. అన్నారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి. జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం ను నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ ములుగు జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. కళాశాలలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పెడదోవ పట్టకుండా చూడాలని ఆదేశించారు. విద్యార్థులు డ్రగ్స్ బారిన పడిన పడకుండా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై కూడా ఉందన్నారు. మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని తెలిపారు. రానున్న రోజుల్లో మాధకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. డ్రగ్స్ నిర్ధారణ కిట్లను తెప్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు మాదకద్రవ్యాల నిర్మూలనకు తీసుకున్న చర్యలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డి సి ఆర్ బి డి ఎస్ బి కిషోర్, మాదకద్రవ్య ఎస్ ఐ సురేష్, డి ఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు,సూపరింటెండెంట్ ఎహెచ్చి హాస్పిటల్, బిసి డెవలప్మెంట్ ఆఫీసర్, ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్,జిల్లా మైనారిటీ వాల్ఫేర్ ఆఫీసర్,జిల్లా నిషేధం ఎక్సైజ్ ఆఫీసర్,ప్రిన్సిపాల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్యాక్రాంతం అవుతున్న దళితుల భూమిని కాపాడండి



**హసన్ పర్తి మే27(మనవార్త ప్రతినిధి)**:హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం నాగారం గ్రామ శివారులో దళిత పేదలకు దానంగా ఇచ్చిన భూమిని కొందరు వ్యక్తులు నకిలీ పత్రాలు సృష్టించి అన్యాయంగా ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నారని, వెంటనే దానిని కాపాడాలని గ్రామస్తులు హనుమకొండ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. పూర్వం నాగారం గ్రామానికి చెందిన దేశాయులుగా పేరు పొందిన వారికి చెందిన భూమి సర్వే నెంబర్ 421,422,423,424లలో కొన్ని వందల ఎకరాలలో ఉండగా, అందులో నుండి వారు అమ్ముకోగా మిగిలిన 5-25 ఎకరాల భూమిని వారు గ్రామానికి చెందిన దళిత కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 0-10గుంటల చొప్పున దున్నుకొని బతుకుమని దానంగా ఇచ్చారని గ్రామస్తులు కలెక్టర్ కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. దళితులకు ఇచ్చిన భూమిని ఆక్రమించి, సదరు వ్యక్తులు ఆ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్మే ప్రయత్నం చేస్తున్నారని వారు తెలిపారు. తప్పుడు పత్రాలు సృష్టించిన వారిపై చర్యలు తీసుకొని, తమకు పట్టా పాస్ బుక్ లు ఇవ్వాలని వారు కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా కుక్కముడి రాజారాం, కుక్కముడి మొగిలి, కుక్కముడి చంద్రమౌళి, కుక్కముడి రాజయ్య, బండారి ఎల్లయ్య, బండారి సరోజన,బండారి అశోక్, బండారి రవి, తోట రాజయ్య,తోట ఖిలయ్య, తోట రాము, తోట ప్రవీణ్ కుమార్, బండారి సూరయ్య,బండారి జాని, బండారి దేవయ్య, చిలువేరు వాణశ్రీ, ఎలుకటి సుక్కయ్య కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## సొంతగూటికి తెలుగు తమ్ముళ్లు



**శంకరపట్నం:మే27(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

సొంతగూటికి తెలుగు తమ్ముళ్లు చేరుకుంటున్నారని అడ్ హక్ కమిటీ పార్లమెంట్ సభ్యులు మోరే ప్రభాకర్ అన్నారు. తెలుగుదేశం మహానాడు 2025 కార్యక్రమంలో భాగంగా మానకొండూరు నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ దులుగుంటి రాజిరెడ్డి మరియు శంకరపట్నం మండలం చింతలపల్లె గ్రామానికి చెందిన పల్లె కోమాల్ రెడ్డిల ఆధ్వర్యంలో తెదేపా మహానాడు వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడ్ హక్ కమిటీ పార్లమెంట్ సభ్యులు మోరే ప్రభాకర్ హాజరయ్యారు. ఇంతకుముందు తెలుగుదేశం పార్టీలో నుండి వెళ్లిపోయిన వారు తిరిగి సొంతగూటికి వచ్చినవారికి ప్రభాకర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జెండా ఆవిష్కరణ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపి సీనియర్ నాయకులు బైరి తిరుపతి,షాబీర్,దాసారపు సాగర్,మహేష్, నరసింహారెడ్డి,రామ్ రెడ్డి రవీందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్,కేతిరి రాం రెడ్డి, తిరుపతి రెడ్డి,జవ్వాడి శ్రీనివాస్,నడిగొట్టు రవి, చిట్టిబాబు,ప్రశాంత్,మునిగంటి వంశీ,రమేష్,సీపీఐ నాయకులు గోసేటి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్‌లపెండింగ్ బిల్లులవిడుదలకుసంబంధించి స్పష్టత ఇవ్వాలని నిరసన తెలియజేస్తే అరెస్టులా



**మే 27. మన వార్త ప్రతినిధి**

రాష్ట్ర సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా కడ్తాల్ మండల కేంద్రంలో తెలంగాణ వ్యాప్తంగా మాజీ సర్పంచుల యొక్క పెండింగ్ బిల్లుల విడుదలలో స్పష్టత లేకపోవడంపై నిరసన చేసేందుకు వెళ్తున్న బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం వ్యక్తపరిచారు. రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు జోగు వీరయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో సమస్యలపై నిలదీసే నిరసన తెలిపే హక్కు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంటుందని వారు ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 12769 గ్రామపంచాయతీలకు గాను 153 కోట్లు మాత్రమే విడుదల చేయడంఏమిటనిప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1200 కోట్ల రూపాయల బకాయిలకు సర్పంచులవి ఎంత శాతం పెండింగ్ బకాయిలు విడుదల చేశారని ప్రశ్నించారు. పెండింగ్ బిల్లుల విడుదలపై స్పష్టత కరువైందని, పెండింగ్ బిల్లులు ఎంత శాతం విడుదల చేశారో ప్రభుత్వం వివరించాలని కోరారు. గ్రామపంచాయతీ వారిగా బకాయిలు ఎన్ని, విడుదల చేసిన బిల్లులు ఎన్ని ,ఇంకా ఎన్ని బిల్లులు పెండింగ్ లో ఉన్నాయనే వివరాలపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని కోరారు. గ్రామపంచాయతీలలో పాలకవర్గం లేక అవస్థలు పడుతున్న తరుణంలో పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీలను నడిపిస్తున్నారని, పంచాయతీ కార్యదర్శులు వారి జీతాలను మొత్తం అప్పులు తెచ్చి గ్రామపంచాయతీలకు వెచ్చిస్తున్నారని అన్నారు. పంచాయతీ కార్యదర్శుల పెండింగ్ బిల్లులు ఎన్ని ఉన్నాయో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల వారీగా ఎస్ డి ఎఫ్, సి డి ఎఫ్, ఎస్ ఎఫ్ సి ల ద్వారా చేపట్టిన పనులకు ఎన్ని బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి, ఇప్పటికి ఎంత విడుదల చేశారు, మిగిలినవి ఎన్ని అనే అంశంపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టులతో నాయకులను భయభ్రాంతులకు గురిచేసి ఉద్యమాలను ఆపలేరని వారు ప్రశ్నించారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడుగూడూరులక్ష్మీనరసింహారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ వెంకటేష్ గుప్తా తదితరులు ఉన్నారు.

## గో సంరక్షణ చట్టాన్ని అమలుపరచాలంటూ వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు



**చిన్న శంకరంపేటమే 27 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

రాబోయే బక్రీద్ పండుగ సందర్భం గా అక్రమంగా తరలించే గోమాతలని కాపాడాలని, చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయాలనీ, గోరక్షకుల మీద బెదిరింపులకి పాల్పడే వారి పై చట్ట పరమయినా చర్య లు తీసుకోవాలని చిన్న శంకరంపేట మండల తహసీల్దార్ మన్నన్,ఎస్సై నారాయణ గౌడ్ లకు బీజేవైఎం మండల అధ్యక్షుడు తాటికొండ రవి ఆధ్వర్యంలో . బిజెపి నాయకులు వినతిపత్రం అందజేశారు, బిజెపి మండల అధ్యక్షులు పోగుల రాజు మాట్లాడుతూ భూ సంరక్షణ చట్టాన్ని అమలు పరచాలని, అక్రమంగా తరలిస్తున్న గోవులను ఆపాలని, గో వధను నిర్మూలించాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పోగుల రాజు, జిల్లా నాయకులు సురేష్ గౌడ్, కౌన్సిల్ సభ్యులు రాచర్ల అశోక్ కుమార్, మండల జనరల్ సెక్రెటరీ లు దశరథ%శీ%, జగ్గరిబాబు, బీజేవైఎం జిల్లా కోశాధికారి సంద్రు మధు, మండల ఉపాధ్యక్షుడు మేడి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు ఆకుల రాజు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కర్రోల స్వామి, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు శంకర్, బీజేవైఎం సీనియర్ నాయకులు మహేందర్ , సీనియర్ నాయకులు నర్రా ఎల్లం మరియు బిజెపి నాయకులు మ్యాదరి శివ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతి..



**ఇల్లంతకుంట మే 27 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని నర్సక్కపేట గ్రామానికి చెందిన చీకోటి నరసయ్య (65) అనే వ్యక్తి ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో ట్రాక్టర్ పై నుండి కింద పడి మృతి చెందిన సంఘటన సోమవారం రోజున వంతడుపుల గ్రామంలో చోటు చేసుకుంది.స్థానిక ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం వంతడుపుల గ్రామానికి చెందిన కామ భాగ్య అతని తండ్రి నర్సక్కపేట గ్రామానికి చెందిన చీకోటి నరసయ్య అనే వ్యక్తి తన కూతురి గ్రామంలో భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు అతను కౌలుకు తీసుకున్న భూమిలో మొక్కజొన్న పంట వేశాడని ఆ మొక్కజొన్న కంకులను కోత చేసి ట్రాక్టర్ లో లోడ్ చేసుకొని అదే గ్రామానికి చెందిన కామ సంతోష్ రెడ్డి పౌల్ట్రీ ఫామ్ దగ్గరలోని అతని కాలి స్థలంలో అట్టి కంకులను ఆరపోయడానికి వెళ్లి అన్ లోడ్ చేసి తిరిగి వస్తుండగా ఆ ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్ అతివేగంతో,అజాగ్రత్తగా నడపడం వలన ట్రాక్టర్ పై డ్రైవర్ పక్కన కూర్చున్న నరసయ్య క్రింద పడిపోగా ట్రాక్టర్ యొక్క పెద్ద టైరు అతని పొత్తి కడుపుపై వెళ్లగా అక్కడికక్కడే మృతి చెందాడని అన్నారు.కామ భాగ్య ఫిర్యాదు మేరకు అట్టి ట్రాక్టర్ డ్రైవర్ వివరాలు తెలుసుకోగా బీహార్ రాష్ట్రం కడారియం జిల్లా సురేందర్ కుమార్ అనే వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

# హలో మాదిగ చలో వరంగల్



**-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంద రాజు..**

**ఇల్లంతకుంట మే 27 (మన వార్త ప్రతినిధి):** మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు గ్రహీత మంగళవారం రోజున ఢిల్లీలో పద్మశ్రీ అవార్డు రాష్ట్రపతి చేతుల మీదుగా తీసుకొని నేరుగా వరంగల్ రైల్వే స్టేషన్ కు ఈ నెల 31 తేదీ మంగళవారం వస్తున్నటువంటి శ్రీ మందకృష్ణ మాదిగ ఘన స్వాగతం పలికేందుకు మాదిగ మాదిగ ఉపకులాల సంఘాల నాయకులు,ముఖ్య కార్యకర్తలు ఎమ్మార్పీఎస్,ఏమ్మెస్పి అన్ని అనుబంధ సంఘాల నాయకులు కుల బాంధవులు భారీ ఎత్తున వరంగల్ రైల్వే స్టేషన్ కు మందకృష్ణ మాదిగ వారికి ఘన స్వాగతం పలికేందుకు పెద్ద ఎత్తున తరలిరావాలని ఇల్లంతకుంట మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద రాజు మాదిగ వారి ఆధ్వర్యంలో వరంగల్ తరలి వెళ్లేందుకు మాదిగ మాదిగ ఉపకులాల కుల బాంధవులు అందరికీ ఇల్లంతకుంట మండల పక్షాన కోరుతా ఉన్నాను. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు.పసుల వెంకటి.కాస్పాకా శంకర్.అంబేద్కర్ సంఘం అధ్యక్షులు తడకపల్లి భూమయ్య,ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి సావనపల్లి శంకర్.ఉపాధ్యక్షులు.పట్నం మహేందర్,కాస్పాకా సురేష్,బెజ్జంకి తిరుపతి.బూత్కూరి ఆంజనేయులు.బొడ్డు వెంకటేశం,మంద రవి,తదితరులు పాల్గొన్నారు.

# వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం




**గజ్వేల్ మే 27 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద మంగళవారం అమావాస్య అన్నప్రసాద వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో కీర్తి శేషులు కాసం సుశీలమ్మ భూమయ్య దంపతుల జ్ఞాపకార్థం వారి కూతుళ్ళు, అల్లుళ్లు, మనుమలు, మనుమరాళ్ళ సౌజన్యంతో అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ అమావాస్య రోజున అన్నదానం చేస్తే పుణ్యం లభిస్తుందని అన్నారు, ప్రతి నెల అమావాస్య అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు, ప్రతి అమావాస్యనాడు ప్రముఖులను సన్మానించే కార్యక్రమంలో భాగంగా డాక్టర్ మల్లయ్య ను ముఖ్య అతిథిగా పిలిచి వారిని సన్మానం చేయడం జరిగిందని,అన్నారు ఈ కార్యక్రమంలో సిద్ది బిక్షపతి, భద్రయ్య, అయిత సత్యనారాయణ,సిద్ధిరాములు, రుక్మయ్య,ఉప్పల భార్గవ్,సాంబయ్య, శ్రీహరి, కైలాస ప్రశాంత్, సంతోష్ , సిద్దేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలలో ప్రజల సహకారం ఉండాలి




**-నేరం చేసినవారు చట్టం నుండి తప్పించుకోలేరు..**

**-డిఎస్పీ బి సైదా..**

**జహీరాబాద్, మే 27 (మన వార్తా):** సమాజంలో శాంతి భద్రతలు నెలకొల్పడంలో ప్రజలు పోలీసులకు సహకారం అందించాలని, నేరం చేసిన వారు చట్టం నుండి తప్పించుకోలేరని జహీరాబాద్ డిఎస్పీ అన్నారు. మంగళవారం సాయంత్రం డిఎస్పీ మన వార్తా పత్రికతో పలు విషయాలు మాట్లాడారు. జహీరాబాద్ ప్రాంత ప్రజలు భిన్నత్వంలో ఏకత్వంగా, కుల మతాలకతీతంగా కలిసి ఉంటారని హర్షం వ్యక్తం చేశారు. అయినా మా బాధ్యత గా ఎప్పటికప్పుడు నిఘా ఉంచి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకుంటామని డిఎస్పీ తెలిపారు. జహీరాబాద్ పట్టణం గుండా జాతీయ రహదారి 65 వెళుతున్న సందర్భంగా అంతరాష్ట్ర ప్రయాణాలు జరుగుతాయని, అలాంటి సందర్భంలో స్థానిక ప్రజలు తమ దృష్టికి వచ్చిన అనుమానిత విషయాలను పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల యువత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. యువత ఆన్ లైన్ మోసాలపై అవగాహన కలిగి ఉండాలని, అత్యాసాలకు లోనై చెడు అలవాట్లకు లోనుకావద్దని హితవు పలికారు. చిన్న చిన్న విషయాలపై మనస్పర్థాలు పెంచుకుని పగలు, పంతాలకు పోయి జీవితాలను నాశనం చేసుకోవద్దని ప్రజలను కోరారు. జీవితం విలువైనదని, యువత మంచి విద్యా బుద్ధులు నేర్చుకుని, సమాజ ఉన్నతికి పాటు పాడాలని డిఎస్పీ సదా పిలుపునిచ్చారు.

# కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తరలింపుకు త్వరగా చర్యలు తీసుకోవాలి



**-నాణ్యమైన విత్తనాలు ఎరువులు పురుగు మందులు సిద్ధం చేసుకోవాలి...**

**-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలి...**

**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**-వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న సీఎం మంత్రులు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 27 / మన వార్త జిల్లా ప్రతినిధి**

మంగళవారం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ శాఖల మంత్రులతో ఉన్నతాధి కారులతో కలిసి ధాన్యం కొనుగోళ్లు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని , వ్యవసాయ సేద్యం కు విత్తనాలు , ఎరువులు సిద్ధం చేసుకోవాలని భూ భారతి సదస్సులను జూన్ 3వ తేదీ నుండి 20వ తేదీ వరకు 18 రోజులపాటు నిర్వహించాలని , ఇందిరమ్మ ఇండ్లు వేగవంతంగా పూర్తి చేయించాలని అంటు రోగాలు వ్యాప్తి చెందకుండా వైద్యశాఖ గ్రామాలలో పర్యటించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ రుతు పవనాలతో వర్షాలు కురుస్తున్నందున రైతులు ఇబ్బంది పడకుండా దాన్యం కొనుగోళ్లలో వేగవంతం చేయాలని వాహనాలను అధికంగా ఏర్పాటు చేసి రవాణా చేపట్టాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు మూడు లక్షల 33 వేల 531 మెట్రిక్ టన్నుల ధాన్యం ను 37, 655 మంది రైతుల వద్ద కొనుగోలు చేసి 671 కోట్లను రైతు ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు పోచంపల్లి , చౌటుప్పల్ , రామన్నపేట , వలిగొండ ప్రాంతాలలో ఇంకను 25 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే ధాన్యం ఉన్నందున అధికారులు సత్వరమే క్షేత్రస్థాయిలో పర్యటించి కొనుగోలు కేంద్రాలలోని ధాన్యాన్ని రవాణా చేపట్టేందుకు టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి పోలీస్ శాఖ సహకారంతో వాహనాలతో వెళ్లాలని ఆదేశించారు. రైతులు సాగు చేసేందుకు అవసరమైన నాణ్యమైన విత్తనాలు , ఎరువులు , పురుగు మందులను వెంటనే తెప్పించు కోవాలని కొరతను సృష్టిస్తే చర్యలు తీసు కుంటామన్నారు నకిలీ విత్తనాలు , ఎరువులు , పురుగుమందులను విక్రయించే వారిపై దృష్టి పెట్టాలని , ప్రభుత్వ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసు కోవాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి , ఆర్డీవోలు కృష్ణారెడ్డి , శేఖర్ రెడ్డి , డి ఆర్ డి ఓ నాగిరెడ్డి , సివిల్ సప్లై అధికారులు హరికృష్ణ , రోజా రాణి , జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ , హౌసింగ్ పిడి విజయ్ కుమార్ సింగ్ సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బోడుప్పల్ లో చిన్నక్రాంతి కాలనీని ఒక మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతా



**-మేడ బాపురాజు ఫ్యానల్...**

**తెలంగాణస్టేట్ బ్యూరో భాస్కర్ చారి, మే27, మనవార్త.**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోనే చిన్నక్రాంతి కాలనీని ఒక మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతామని బాపురాజు ఫ్యానల్ అభ్యర్థులు మేడ బాపురాజు,రాజేందర్ రెడ్డి,శివ తెలిపారు. చిన్నక్రాంతి కాలనీ ఎన్నికల ప్రచారం నేపథ్యంలో అభ్యర్థులు ప్రచార జోరు పెంచారు. గడప గడపకు వెళ్లి తమకే ఓటు వేయాలంటూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకోవడంలో అపోజిషన్ ప్యానెల్ అభ్యర్థులు తలమునకలవుతున్నారు. ఎన్నికలు సమీపించడంతో తమ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బాపురాజు ప్యానెల్ సభ్యులు కాలని వాసులకు విజ్ఞప్తి చేశారు. అదేవిదంగా కాలనీ వాసులు తెలిపిన సమస్యలను స్వీకరిస్తూ మా ప్యానెల్ అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అభ్యర్థులు ఇంటింటి ప్రచారాలతో పాటు సామాజిక మాధ్యమాల్లోనూ ఓట్లును అభ్యర్థిస్తున్నారు. అభ్యర్థుల ప్రచారాల పర్వం ఊపందుకుంది. ఈ కార్యక్రమంలో నిలుగొండ వెంకటేష్ గౌడ్,గొరిగే నరసింహ కురుమ, నల్లగంటి నరేశ్, పోలిశెట్టి సతీష్,శ్రీనివాస్, విక్రమ్ గౌడ్,రామరాజు, మస్తాన్ భాస్కర్,సంపత్,ఆర్ల ప్రవీణ్, నవీన్ రెడ్డి, సంజీవ్, ప్రశాంత్,రాజు గౌడ్,శ్రీనివాస్ చారి,శేఖర్ రెడ్డి, రవీందర్, ప్రవీణ్,శ్రీకాంత్, సతీష్, చిందాల మల్లేష్, జగదీష్, పాలడుగు రమేష్,మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు



**-జూన్ 9, 10 తేదీలలో రెండు రోజుల శిక్షణ...**

**-జిల్లా జర్నలిస్టులు సద్వినియోగం చేసుకోవాలి...**

**-విజ్ఞప్తి చేసిన జిల్లా కమిటీ...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, మే27, మనవార్త.**
మేడ్చల్ జిల్లా జర్నలిస్టులకు తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ కోరింది. ఈ మేరకు మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డికి సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, కార్యదర్శి వెంకట్రాంరెడ్డిలు వినతిపత్రం అందజేశారు. జూన్9,10 వ తేదీలలో శిక్షణ తరగతులు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని 50 మంది జర్నలిస్టులకు నాంపల్లిలోని మీడియా అకాడమీ భవనంలో శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రెండు రోజులపాటు ఉదయం నుంచి సాయంత్రం వరకు పలువురు ప్రొఫెసర్లతో, సీనియర్ జర్నలిస్టులతో తరగతులు జరుగుతాయని అన్నారు. ఉదయం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం భోజనాలను మీడియా అకాడమీ ఏర్పాటు చేస్తుందని స్పష్టం చేశారు. రెండు రోజులు శిక్షణ పొందిన వారికి మీడియాకాడమీ ఆధ్వర్యంలో సర్టిఫికెట్లను కూడా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి అధ్యక్షులు ఎంఏ కరీం, ఉప్పల్ నియోజకవర్గం యూనియన్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు తిరుపతి రెడ్డి, నరోత్తంరెడ్డిలు పాల్గొన్నారు.

# పిడుగు పడి గొర్రెల కాపరి దుర్మరణం..



**ఇల్లంతకుంట (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని గొల్లపల్లి గ్రామంలో పిడుగు పడి దాసరి లక్ష్మణ్ (22) అనే వ్యక్తి మృతి చెందాడు.తండ్రి దాసరి మల్లేశం తెలిపిన వివరాల ప్రకారం రోజు వారీగా మంగళవారం రోజున నా చిన్న కొడుకు అయిన లక్ష్మణ్,ఓరుపుల రాజు,ఓర్పుల ఎల్లయ్య,ఒరుపుల మల్లయ్యలతో కలిసి గ్రామ శివారులో గొర్లను మేపుతుండగా మధ్యాహ్నం ఒక్కసారిగా పిడుగు పడడంతో దాసరి లక్ష్మణ్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది అని ఓరుపుల రాజు అతని తండ్రి చంద్రయ్య కు ఫోన్ చేసి చెప్పడంతో చంద్రయ్య దాసరి మల్లేశంకు చెప్పగానే హుటాహుటిగా ఆ ప్రదేశానికి వెళ్లి చూడగా లక్ష్మణ్ మృతి చెందినట్లు ఉండగా కొడుకు మరణవార్త విన్న తండ్రి గుండెలు అవిసేలా అక్కడికి చేరుకున్నాడు.ఆ దృశ్యం చూసి చలించిపోయాడు.ఆ కుటుంబానికి,కొడుకును కోల్పోయిన ఆ తండ్రి వేదన వర్ణనాతీతం.ఆ కుటుంబానికి జరిగిన నష్టం పూడ్చలేనిది.ఆ ఊరంతా విషాదంలో మునిగిపోయింది.ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై శ్రీకాంత్ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు.అనంతరం తండ్రి దాసరి మల్లేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు.